సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీరమరణం



జమ్ముకశ్మీర్‌లో మళ్లీ ఉగ్రదాడి

ఈ ఏడాది ఇప్పటివరకు 21 మంది సైనికుల మృతి

› 7

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 20.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 56 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-38. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 8-33 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 3-09 వరకు. వర్జ్యం: పగలు 12-11 నుంచి పగలు 1-37 వరకు. రాహుకాలం: పగలు 3-28 నుంచి సాయంత్రం 5-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-10 నుంచి రాత్రి 11-56 వరకు. అమృతకాలం: రాత్రి 8-44 నుంచి రాత్రి 10-09 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

# రైతన్నలపై పోలీసు ఉక్కుపాదం

## ఆదిలాబాద్ జిల్లాలో 15 మందిపై కేసులు.. సీఎం రేవంత్‌ను అవమానించారని ఆరోపణ

## పోలీస్ స్టేషన్‌కు పిలిపించి 5 గంటలు కూర్చోబెట్టిన వైనం.. మాఫీ అడిగితే అణచివేత

రుణమాఫీ అయిపోయిందంటూ ఆర్భాటంగా ప్రకటించి, సవాళ్లు విసిరి, ముఖ్యమంత్రి అడ్డగోలు భాషలో మాట్లాడి నాలుగు రోజులైనా కాకముందే మంత్రులు నాలుక మడతేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రగిలిపోతున్న రైతన్నలు ఊరూరా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మలు దహనం చేస్తుంటే, ఆ వేడికి మంత్రుల నోట అసలు మాట బయటకు వస్తున్నది. వడ్డీ, అదనపు రుణం కడితేనే మిగతావి మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల మొన్నటికి మొన్న వ్యాఖ్యానించగా, మరో 12 వేల కోట్లు ఇస్తామంటూ మంత్రి పొంగులేటి చెప్పారు.

ఇక నిన్నటికి నిన్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసలు సంగతి బయటపెట్టారు. రాష్ట్రంలో రుణమాఫీ పూర్తిగా కాలేదని, దాదాపు 9 లక్షల మందికి డబ్బు చెల్లింపు జరగలేదని ఉత్తమ్ చెప్పగా, సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో సమస్యలు తలెత్తినట్టు మంత్రి జూపల్లి అంగీకరించారు. మరి రుణమాఫీ అయిపోయిందన్న ముఖ్యమంత్రి కరెక్టా? కాలేదని అంగీకరిస్తున్న మంత్రులు కరెక్టా? రుణమాఫీ జరగలేదనడానికి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు చేస్తున్న ధర్నాలే నిదర్శనం.

అయితే ఈ వాస్తవాన్ని అంగీకరించడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వం, పోలీసు బలగాలతో రైతులను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నది. వారు బయటకు రాకుండా, దిష్టిబొమ్మల దహనాలు, శవయాత్రలు చేయకుండా అడ్డుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు మౌఖిక ఆదేశాలు అందినట్టు తెలిసింది. అంతే కాదు; ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించిన 11 మంది రైతులపై ఏకంగా కేసులు నమోదు చేశారు.



ఆదిలాబాద్ జిల్లా తలమడుగు పోలీస్‌స్టేషన్ ఎదుట రైతులు



కామారెడ్డి జిల్లా పెద్ద రాంపూర్ గ్రామంలోని దక్కన్ గ్రామీణ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

### నిరసనలు చేస్తే ఇదే శిక్ష అనేలా హెచ్చరికలు

**రైతుల ధర్నాలపై సీఎం రేవంత్ సీరియస్?.. ఏం చేస్తున్నారంటూ ఇంటెలిజెన్స్‌కు క్లాస్**

**రైతులను అదుపు చేయాలని అధికారుల హుకుం.. గంటలపాటు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం**

**అన్నదాతను నట్టేట ముంచారు: హరీశ్.. రైతురాజ్యం కాదిది.. పోలీస్ రాజ్యం: నిరంజన్‌రెడ్డి**


హైదరాబాద్/ఆదిలాబాద్, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ పూర్తి చేశామంటూ శుద్ధ అబద్ధాలు చెప్తున్న ప్రభుత్వం.. తమకు మాఫీ కాలేదని రైతులు నెత్తీనోరు బాదుకొని అరిచినా పట్టించుకోవడం లేదు. పైగా.. అన్నదాతలు గొంతెత్తకుండా పోలీసులతో ఉక్కుపాదం మోపుతున్నది. ప్రభుత్వం చేసిన మోసంతో ఆగ్రహం కట్టలు తెంచుకొని, రోడ్డెక్కిన రైతులపై నిర్దాక్షిణ్యంగా పోలీసు కేసులు పెడుతున్నది. బాధిత రైతుల గోడు వినాల్సిన ప్రభుత్వం వారి గొంతు నొక్కుతున్నది. ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే రెండు రోజుల్లో 15 మంది రైతులపై కేసులు నమోదు చేసింది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతాంగానికి హెచ్చరికలు పంపుతున్నది. దీంతో 'మా హామీ మా ఇష్టం.. మేం చేసిందే రుణమాఫీ.. ప్రశ్నిస్తే కటకటాల వెనక్కే' అన్నట్టుగా పరిస్థితి తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఆదివారం రైతులు రోడ్డెక్కడంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో రైతులు ధర్నాలు చేయకుండా కట్టుదిట్టం చేయాలని పోలీస్ ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి అధికారులకు మౌఖిక ఆదేశాలు వెళ్లినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మొత్తంగా రైతులు గొంతెత్తకుండా ఉక్కుపాదం మోపాలని విశ్వప్రయత్నం చేస్తున్నది.

**మరో నలుగురిపై కేసులు**

తమకు రుణమాఫీ కాలేదంటూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డెక్కి నిరసనలు తెలిపిన సంగతి తెలిసిందే. దీంతో వారిని అదుపు చేసేందుకు ప్రభుత్వం పోలీసు కేసులు పెడుతున్నది. ఆదిలాబాద్ జిల్లాలో రుణమాఫీ చేయాలంటూ నిరసన తెలిపినందుకు రెండు రోజుల్లో 15 మందిపై కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం రుయ్యాడిలో రైతులు సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు › 2వ పేజీలో

### రుణమాఫీ పూర్తికాలే





**డాటా క్లియర్‌గా ఉన్నవాళ్లకే జరిగింది**

**ఇంకా 9.14 లక్షల మందికి కావాలి**

**వడ్డీ చెల్లిస్తేనే రూ. 2 లక్షల రుణమాఫీ**

**మాఫీ కానివారు దరఖాస్తు చేసుకోవాలి**

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టీకరణ**

**రైతులకు డూప్లికేట్ ఖాతాలు.. వాటిని పరిశీలించాల్సి ఉన్నది: జూపల్లి** › 2

### దళిత బిడ్డ సుమన్ రైతే



**ప్రభుత్వ ఉద్యోగి కాదన్న వ్యవసాయ శాఖ**

**నమస్తే తెలంగాణ కథనంపై ప్రభుత్వం ఆరా**

**నివేదికను కోరిన వ్యవసాయశాఖ కమిషనర్**

**దళిత రైతుకు త్వరలోనే రుణమాఫీ వర్తింపు** › 2

### మంత్రుల ఇలాకా.. రైతులకు ధోకా

సీతక్క — **పంచోత్కులపల్లిలో పావువంతే!**

- 155 మందిలో 32మందికే మాఫీ
- సర్కారు నిబంధనలతో రైతులకు నష్టం › 2

పొన్నం — **గొల్లుమంటున్న గొల్లకుంట**

- 35 మంది రైతులకు కాని రుణమాఫీ
- సర్కారు తీరుపై అన్నదాతల ఆగ్రహం › 2

స్పీకర్.. — **పెండ్లిమడుగు.. మాఫీ మళ్లీ అడుగు**

- గ్రామంలో 70% రుణమాఫీకి దూరం
- 553 మందిలో 200 మందికే లబ్ధి › 10

### స్పీకర్‌కు మాఫీ


**రూ. 1.5 లక్షలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం**

**వికారాబాద్ జిల్లాలో 80వేల మందికి టోపీ**

**అధికారులు చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం**

**అన్యాయంపై మండిపడుతున్న అన్నదాతలు**

సర్కారుకు మాఫీ మొత్తం తిరిగి ఇవ్వాలని స్పీకర్ నిర్ణయం?



వికారాబాద్, ఆగస్టు 19, (నమస్తే తెలంగాణ): పేద రైతులకు లేనిపోని నిబంధనలు పెట్టి రుణమాఫీకి దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సొంత పార్టీ ఎమ్మెల్యేలకు మాత్రం ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ వర్తింపజేసింది. రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం, రైతుల వివరాలను తప్పుగా చేర్చడం వంటి కారణాలతో అర్హులైన పేద రైతులను రుణమాఫీకి ప్రభుత్వం దూరం చేసింది. దీంతో పేద రైతులను అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వం › 2వ పేజీలో


### దళితుడికి ఇయ్యలే

మేము ఓటేసినోళ్లకు రుణమాఫీ చేసిండ్రు

మాకు మాత్రం అన్యాయమా?

ఇదేం ప్రభుత్వం.. ఇదేం పాలన

రైతు బేగరి బాలయ్య ఆగ్రహం



వికారాబాద్, ఆగస్టు 19, (నమస్తే తెలంగాణ): అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని గప్పాలు కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. దళిత రైతులకు ధోకా చేస్తున్నది. సాక్షాత్తూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు 1.50 లక్షలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం.. అదే నియోజకవర్గంలోని దళిత రైతులకు మాత్రం మొండిచేయి చూపడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మేము ఓట్లేసి గెలిపించిన నాయకుడికి స్పీకర్ పదవిచ్చి రుణమాఫీ చేసిన ప్రభుత్వం మాకెందుకు అన్యాయం చేస్తున్నదని దళిత రైతులు మండిపడుతున్నారు. పేదలకు › 2వ పేజీలో

# రాజీవ్ విగ్రహం తీసేస్తం



నిరుడు వీధికుక్కల దాడిలో గాయపడి కేటీఆర్ సాయంతో కోలుకున్న కృత్తిక తెలంగాణ భవన్‌లో సోమవారం ఇలా రాఖీ కట్టి కృతజ్ఞత తెలిపింది

## సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తం

## ఎయిర్‌పోర్టు పేరు మారుస్తం.. తెలంగాణ ప్రముఖుడి పేరు పెడతం

## అధికారంలోకి వచ్చేది మేమే.. రాగానే ఆ పని చేస్తం: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేస్తున్న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించి తీరుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం నందినగర్‌లోని తన నివాసంలో మీడియా అడిగిన ఒక ప్రశ్నకు కేటీఆర్ సమాధానమిస్తూ.. నాలుగేండ్లలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టంచేశారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తరలించి, కాంగ్రెస్ కోరుకున్న చోట ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారు. తెలంగాణ పౌరుషం, తెలంగాణ వైభవాన్ని చాటేలా అద్భుతమైన డిజైన్‌తో సచివాలయాన్ని › 10వ పేజీలో

### తెలంగాణ తల్లి కోసం



**సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఉండటమే చారిత్రక న్యాయం!**

(లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ శ్రీ రాహుల్‌గాంధీ గారికి తెలంగాణ కవులు, కళాకారులు, రచయితలు, పాత్రికేయులు, బుద్ధిజీవుల పక్షాన బహిరంగ లేఖ) › 4

● గురుకులంలో రాఖీ గోస



ఈ ఫొటో మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోనిది. తోబుట్టువులతో రాఖీ కట్టించాలని పిల్లలను తీసుకొచ్చిన తల్లిదండ్రులను ప్రిన్సిపల్, సిబ్బంది లోపలికి అనుమతించలేదు. దీంతో ఇదిగో.. ఇలా కిటికీ లోంచి రాఖీ కట్టించుకోవాల్సి వచ్చింది. మరికొందరు చేసేది లేక నిరాశగా వెనుదిరిగారు.


# డీఎస్సీ పరీక్ష పేపర్ లీక్?

- ఎస్జీటీ పేపర్ లీక్ అయ్యిందంటున్న అభ్యర్థులు
- ఒకే ప్రశ్న 2 సార్లు పునరావృతం.. అదీ ఒకే పోస్టుకు
- ఒకే ప్రశ్న మరో పేపర్‌లో.. ఇలా 19 ప్రశ్నలు రిపీట్
- డీఎస్సీ పరీక్షల నిర్వహణలో భారీగా అక్రమాలు
- ఉద్దేశపూర్వకంగానే చేశారంటున్న అభ్యర్థులు
- పరీక్షలను రద్దుచేయాలని పలువురి డిమాండ్
- కొందరు అధికారుల పాత్రపైనా అనుమానాలు

హైదరాబాద్, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డీఎస్సీ పేపర్ లీకయిందా? ప్రశ్నలను కావాలనే కొందరు అధికారులు లీక్ చేశారా? అన్న ప్రచారం ఇప్పుడు సోషల్‌మీడియాలో జోరుగా సాగుతున్నది. గత నెలలో డీఎస్సీ కోసం ఒక పరీక్షలో వచ్చిన ప్రశ్నలు.. అదే పోస్టు భర్తీకి మరోరోజు నిర్వహించిన పరీక్షలో పునరావృతం కావడమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షల్లో ఏకంగా 18 ప్రశ్నలు పునరావృతం అయ్యాయి. నాలుగు రోజుల ముందు వచ్చిన ప్రశ్నలే ఐదోరోజూ రిపీట్ అయ్యాయి. జూలై 19న మొదటి షిఫ్ట్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) అభ్యర్థులకు › 11వ పేజీలో

### రాష్ట్రంలో కుండపోత

పిడుగుపాటుతో ఆరుగురు మృతి › 11




# మేఘా కోసం తొండాట

- చిన్న సంఘటన కావడంతోనే బయటికి రాలేదన్న మంత్రులు
- ఈ నెల 7న తమ దృష్టికి వచ్చిందని జీవోలో చెప్పిన ప్రభుత్వం
- కానీ, సంఘటన జరిగిన వెంటనే ఖైరతాబాద్ ఆఫీస్‌కు ఫోన్
- అసెంబ్లీ జరుగుతుండగానే జలమండలికి సమాచారం
- నేటిదాకా మేఘా ఇంజినీరింగ్‌పై కించిత్తు చర్యలు తీసుకోని సర్కారు

**సుంకిశాల ఘటనపై వెలుగులోకి సరికొత్త వాస్తవాలు**



సుంకిశాల ఘటన చిన్నది. అందుకే అక్కడ ఇంజినీర్లు, ఏజెన్సీవాళ్లు సరిదిద్దుకోవచ్చనే ఉద్దేశంతోనే ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదు.

**- సుంకిశాలను సందర్శించిన సమయంలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల చేసిన వ్యాఖ్యలు**

ఈ నెల 2న సుంకిశాల ఘటన జరిగినా 7వ తేదీనే ప్రభుత్వం దృష్టికి వచ్చింది. › 11

**- సుంకిశాల ఘటనపై ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ 14న సర్కారు జారీచేసిన ఉత్తర్వుల్లో ఇలా..**

# ఇసుక తోడేందుకు ఈపీసీ విధానం!



**అప్పుడే పనులు త్వరగా పూర్తి**

**గ్లోబల్ టెండర్లు పిలవండి**

**జలాశయాల్లో ఇసుక, మట్టి నిల్వలను అంచనా వేయండి**

**క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశం**

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష** › 12

### కరెంట్ ఇట్లనే పోతది.. ఇన్వర్టర్ కొనుక్కోండి

**వినియోగదారుడికి ఏడీఈ ఉచిత సలహా**

**తరచూ కోతలపై ఎల్లారెడ్డిగూడ వాసి ఫోన్**

**రోజంతా నరకం చూపిస్తున్నారని ఆవేదన**

**అధికారి నిర్లక్ష్యపు సమాధానంపై అసహనం** › 12

### అంధకారంలో కేఎంసీ దవాఖాన

కరెంట్ లేక 3 గంటల పాటు రోగుల అవస్థలు